నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

బుధవారం 11 అక్టోబర్ 2023 | VIKARABAD | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 11, 2023 | | PAGES



ఫౌండేషన్ వారు పాఠశాలకు అందించిన కంప్యూటర్లు

# సహకారం.. అపూర్వం

- కొడంగల్ పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థుల కృషి
- ఆనాటి విద్యార్థులు.. నేడు ఉపాధ్యాయులు
- దాతల సహకారంతో సమకూరుతున్న సౌకర్యాలు
- ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

2

తాము చదువుకున్న బడి బాగుండాలన్న సదుద్దేశంతో పూర్వ విద్యార్థులు తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఒకప్పుడు కొడంగల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రస్తుతం ఉపాధ్యాయులుగా, వైద్యులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేసి రిటైర్డ్ కాగా, మరి కొందరు రాజకీయ, వ్యాపార రంగాల్లోనూ రాణిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న వారు చాలా వరకు స్థానికులే కావడం విశేషం. పూర్వ విద్యార్థులతో పాటు కొందరు దాతల సహకారంతో పాఠశాలకు సకల సౌకర్యాలు సమకూరుతున్నాయి. బెంచీలు, లైబ్రరీలో పుస్తకాలు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర సౌకర్యాలు కల్పించారు. పాఠశాల ఆవరణలో నాలుగేండ్లుగా మొక్కలను నాటి సంరక్షిస్తుండడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. ఉపాధ్యాయులు ఇంగ్లిష్ మీడియాన్ని బోధిస్తుండడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– కొడంగల్, అక్టోబర్ 10


బెంచీలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు


వికారాబాద్ కలెక్టరేట్

- ప్రజలకు చేరువైన సుపరిపాలన.. జిల్లా ఏర్పాటుతో కనీవినీ ఎరుగని ప్రగతి
- జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఆయుష్ దవాఖాన
- కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు
- ప్రతి గ్రామానికీ రోడ్లు, గ్రామాల నుంచి జిల్లా కేంద్రం వరకు లింకు రోడ్ల నిర్మాణం
- జిల్లాకు మణిహారంగా మారనున్న మొబిలిటీ వ్యాలీ

సెంటర్ స్ప్రెడ్‌లో..



వికారాబాద్ ప్రభుత్వ దవాఖాన

# ఏడేండ్లలో.. అభివృద్ధి..అమోఘం

చిన్న జిల్లాలతోనే సుపరిపాలన సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. 2016 అక్టోబర్ 11న వికారాబాద్ జిల్లా ఆవిర్భవించగా, నేటితో ఏడేండ్లు పూర్తైంది. గడిచిన కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రగతి పరుగులు తీసింది. రూ.వేల కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయగా అమోఘమైన అభివృద్ధి జరిగింది. రూ.60 కోట్లతో 33 ఎకరాల్లో నూతన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను నిర్మించడంతో పాలన ప్రజలకు చేరువైంది. ప్రభుత్వ వైద్య కాలేజీ మంజూరై అందుబాటులోకి రావడంతో పేదలకు సత్వర వైద్య సేవలందుతున్నాయి. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ఆయుష్ ఆసుపత్రిని, క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించేందుకుగాను పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మాతా, శిశు సంరక్షణ దవాఖానతోపాటు మున్సిపాలిటీల్లో బస్తీ దవాఖానలు, గ్రామ పంచాయతీల్లో పల్లె దవాఖానలు అందుబాటులోకి రాగా, పేదలకు చెంతనే వైద్య సేవలందుతున్నాయి. గతంలో మెజార్టీ గ్రామ పంచాయతీలకు రోడ్లు లేక ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ప్రతి గ్రామానికీ రోడ్లను నిర్మించడంతోపాటు గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రానికి లింక్ రోడ్లను నిర్మించడంతో జిల్లాలో అభివృద్ధి మరింత వేగవంతమైంది. మోమిన్‌పేట మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ వాహనాల విడిభాగాల తయారీ యూనిట్ మొబిలిటీ వ్యాలీ జిల్లాకు మణిహారంగా మారనున్నది.

– వికారాబాద్, అక్టోబర్ 10, (నమస్తే తెలంగాణ)



కొత్తగా వేసిన తాండూరు టూ చించోలి రోడ్డు

- నియోజకవర్గంలోని పలు పల్లెల్లో చారిత్రక కట్టడాలు.. నిజాం కాలంలో జిల్లా కేంద్రంగా వెలుగొందిన బషీరాబాద్
- చేనేత వస్ర్తాలు, రత్నాలకు నిలయంగా యాలాల.. మామిడి తోటలు, పండ్ల రసాల తయారీలో తాండూరు ప్రత్యేకత
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కొత్త జిల్లా ఏర్పాటుతో అద్భుత అభివృద్ధి

సెంటర్ స్ప్రెడ్‌లో..

# తాండూరుకు శతాబ్దాల చరిత్ర


తాండూరు మండలం కరన్‌కోట్‌లోని పురాతన కోట బురుజు